నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | మే11 , 2024 | www.navatelangana.com

కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ -చింతపల్లి

బీఆర్ఎస్ ఎంపీ కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం మండలంలోని గడియా గౌరరం గ్రామంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఉపాధి హామీ కూలీలను కలిసి వారిని బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి విద్యాసాగర్ రావు, మాజీ ఎంపీటీసీ జక్కుల వెంకటయ్య ,మాజీవార్డుసభ్యులు బినామోని అర్జున్ ,వేముల రాములు, రఘురామ్ రావు, వరికుప్పల వెంకట్రాములు ,ఉజ్జిని హనీష్ రావు,తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న



నవతెలంగాణ - చండూరు

తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలోనే తెలంగాణ సమృద్ధిగా అభివృద్ధి చెందిదని మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామమల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో పలు బూతుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుకుంట్ల చంద్రశేఖర్,గండూరి నగేష్ ,సంగెపు సువర్ణ,బొమ్మకంటి శ్రీను,భీమనపల్లి ముత్యం,భూతరాజు గిరి,భూతరాజు వెంకన్నసుంకోజు శ్రీను,భీమనపల్లి శివ, రాజు, శ్రవణ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయం

- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య**



నవతెలంగాణ -కేతపల్లి

దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. మండలంలోని తుంగతుర్తి గ్రామంలో సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలకు ఆకర్షితులై తుంగతుర్తి గ్రామ వార్డు మెంబర్ ఆదిమల్ల కోటేష్ అతని అనుచరులు పార్టీలో చేరారు. వారికి నాగయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆచప మాట్లాడుతూ ఈ దేశాన్ని పదేండ్లుగా ఏల్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వం 70 ఏండ్లుగా ఈ దేశ ప్రజలు కూడా పెట్టినటువంటి సంపదను ఆదాని, అంబాని లాంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని తన మిత్రులైన బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికి నూతన వ్యవసాయం చట్టాలను తీసుకువచ్చిందన్నారు. వాటిని ఎనకకు కొట్టే పోరాటంలో సుమారు 700 మంది రైతుల ప్రాణాలను బలిగొన్నదనానరు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు..బీజేపీ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఎనిమిది గంటల పని విధానాన్ని తీసివేసి 12 గంటల పని విధానంతో కార్మికుల శ్రమను దోచుకుంటూ వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. ఈ దేశ ప్రజలు సుఖంగా జీవించాలంటేఈ దేశంలో నిరుద్యోగం పోయి దేశం అభివృద్ధి చెంది యువత భవిష్యత్తు బాగుండాలంటే దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయమన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌కు ఓటేసి పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య, నాయకులు లక్ష పాక రాజు, మండల కమిటీ సభ్యులు శోభన్ బాబు ,చింతమల్ల బిక్షం, మర్రి సోమయ్య పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

- **నేటి సాయంత్రం నుండి ప్రచారం పరిసమాప్తం**
- **13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్**
- **జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి**

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పార్లమెంటు స్థానానికి మే 13 న పోలింగ్ నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన తెలిపారు.శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికలు, శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికపై మీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు పార్లమెంట్ పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం 6 గంటల లోపు పోలింగ్ కేంద్రం పరిధి లోని 100 మీటర్ల లోనికి వచ్చిన వాళ్లకి టోకెన్లు ఇచ్చి ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి అన్ని అసెంబ్లీ నియోజకవర్గలకు ఈవీఎం లను పంపించామని, ఈనెల 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ల నుండి ఆయా పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బందితోపాటు ఈవీఎంలు చేరుకుంటాయని తెలిపారు. అభ్యర్థులు ఈనెల 11న సాయంత్రం తమ ప్రచారాలను నిలిపివేయాలని ప్రచారాలు నిలిపివేసిన సమయం నుండి పోలింగ్ పూర్తయ్యేంతవరకు మద్యంపై నియంత్రణ ఉంటుందన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని రకాలుగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టామని, యువ ఓటర్లు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద నీడ, తాగునీటి సదుపాయాలు కల్పించామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ములుగు రెవెన్యూ ఆదనపు కలెక్టర్, శాసన మండలి పట్టబద్రుల సహాయ రిటర్నింగ్ అధికారి సిహెచ్. మహేందర్ జి, ఏ ఆర్ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ ఆఫీసర్ స్పెషల్ కలెక్టర్ నటరాజ్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు.వెంకటేశ్వర్లు, మీడియా నోడల్ అధికారి ఇండస్ట్రీస్ జీఎం. కోటేశ్వర రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

- **మాజీ ఎమ్మెల్సీలు బి.మోహన్ రెడ్డి, పూల రవీందర్**



నవతెలంగాణ- మిర్యాలగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్ రెడ్డి, పూల రవీందర్ లు అన్నారు. శుక్రవారం స్థానిక రఘువీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంటు నియోజవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సర్వీసులు ఏర్పాటు చేసి ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. పెండింగ్లో ఉన్నంత 4డిఏలలో రెండు డిఏలు చెల్లించేందుకు ప్రభుత్వ అంగీకరించిందని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఒకటో తేదీన జీతాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. భాషా పండితులు పీఈటీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయు, పెన్షనర్ల హెల్త్ కార్డులు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 13న జరిగే పోలింగ్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి. వెంకట్ రెడ్డి అసోసియేట్ మాజీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి విజయం కోరుతూ...

నేడు అన్ని మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీ

నవతెలంగాణ -మిర్యాలగూడ

నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయం కోరుతూ నేడు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీపీఐ(ఎం), కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి మాడుగులపల్లి మండలాలతో పాటు మిర్యాలగూడ పట్టణంలో హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి బస్టాండు, రాజీవ్ చౌక్ మీదుగా ఈదులగూడెం చౌరస్తా వరకు ఈ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీనాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవి నాయక్, పరశురాములు, గుంటోజు వీరాచారి, రామారావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి రఘువీరారెడ్డిని గెలిపించాలి

సీపీఐ(ఎం), కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి ,ఆ వార్డు కౌన్సిలర్ రుణాల్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలపై భారాల మోపి జీవించలేని పరిస్థితిలోకి తీసుకొచ్చారని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై మోపారని విమర్శించారు. ఒకరు మతం పేరిట మరొకరు సెంటిమెంటు పేరిట రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అలాంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకికవాద పార్టీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కాంగ్రెస్ నాయకులు అరుణ, కౌసల్య, బి వీరయ్య, అంతటి వెంకటరెడ్డి, మట్టారెడ్డి, జానపాటి రవి, బొప్పిడి సతీష్ రెడ్డి ,అలకపూడి శ్రీను, భూపాల్, నక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు

- **ఎమ్మెల్యే బాలునాయక్**



కొండమల్లేపల్లి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు, రైతులు ఎవరు కూడా కెసిఆర్ ను నమ్మే పరిస్థితిలో లేరని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కరాచీ ఐస్ క్రీమ్ పార్లర్ బేకరీని ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీఆర్ఎస్ నాయకులు కెసిఆర్ ,కేటీఆర్ ,హరీష్ రావులు కాంగ్రెస్ పార్టీని తప్పుదోవ పట్టించేందుకు కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రజలు రైతులు ఎవరు ఇలాంటివి నమ్మరన్నారు. రైతులందరికీ రైతుబంధు ప్రవేశపెట్టడం జరిగిందని ఆగస్టు 15వ తేదీన రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయబోతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రైతుబంధు, రుణమాఫీ విషయం పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విసిరిన సవాలకు కట్టుబడి ఉండాలని దీనికి హరీష్ రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి దమ్ముంటే ఉప ఎన్నికల్లో గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ చైర్మన్ వడ్డే దేవేందర్ నాయక్, నల్లగాసు జానీ యాదవ్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, ఎంపీటీసీ ఆర్ జగన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలి: ఎమ్మెల్యే

దేవరకొండ : దేశాన్ని మతాల ,కులాల మధ్య విభజిస్తూ, విచ్ఛిన్నం చేసి దేశ ఆర్థిక వ్యవస్థను ఆదాని, అంబానీ లకు అప్పజెప్పిన మోడీ ప్రభుత్వాన్ని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పు పల్లి గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని గెలిపించి రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి చేసేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నరసింహారెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి , కార్యకర్తలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

పెద్దవూర : మండలం లోని చలకుర్తి గ్రామంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం శుక్రవారం ఉదయం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల పల్లి లలిత వెంకట్ రెడ్డి,తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, గిరిబాబు, భాస్కర్ రెడ్డి,పిల్లి శంకర్, గోదల యాదిరెడ్డి, గగ్గెనపల్లి సాంబా రెడ్డి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ముందు 48 గంటలు సైలెంట్ పిరియడ్

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని,పోలింగ్ ముందు 48 గంటలు తేది 11-05-2024 సాయంత్రం 5 గంటల నుండి తేది 13-05-2024 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సైలెన్స్ పీరియడ్ లో రాజకీయ పార్టీలు సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని పేర్కొన్నారు. నగదు, మద్యం,ఇతర వస్తువుల రవాణా పై మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎవరైన ఓటర్లను ఆకర్షించేందుకు ఉచిత పంపిణీలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎంజీయూలో.. కోర్సుల్లో సీట్ల పెంపు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూలో కోర్సుల్లో సీట్ల పెంపుపై పీహెచ్డీ, పలు సంస్థలతో ఎంఓయూ అకాడమిక్ అంశాలను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన అకాడమిక్ సెనేట్ సమావేశంలో పలు అకాడమిక్ ప్రతిపాదనలను ఆమోదించారు. నూతన విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టిన వివిధ కోర్సులను, ఇంజనీరింగ్ విభాగంలో సీట్ల పెంపు, సిలబస్ లో మార్పులు, పీహెచ్‌డీ, వివిధ సంస్థలతో జరిగిన అవగాహన ఒప్పందాలు తదితర అంశాలపై కులం కుశంగా చేనేట్లో చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తు సామాజిక అవసరాల దృష్ట్యా ప్రణాళికలు అవసరమన్నారు. మారుతున్న సాంకేతికతను అంది పుచ్చుకొని విద్య ప్రమాణాలు పాటిస్తూ ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపకులపతి ఆచార్య గంగాధర్, మాజీ రిజిస్ట్రార్ లు ఆచార్య నరేందర్ రెడ్డి ఆచార్య యాదగిరి, రిజిస్టర్ ఆచార్య అలువాల రవి, ఓ ఎస్ డి ఆచార్య అంజిరెడ్డి, ఐక్యూ ఏసీ డైరెక్టర్లు డా మిరియాల రమేష్, కళాశాలల ప్రిన్సిపాల్ గా మారం రమణారెడ్డి, డా. ప్రేమ్సాగర్, అరుణప్రియ, సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి, సెనేట్ సభ్యులు, డా కౌత శ్రీదేవి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు, బి ఓ ఎస్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

చామల కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం



చండూరు

నవతెలంగాణ - చండూరు

చామల కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి అని శుక్రవారం పట్టణకేంద్రంలోని 206 బూతులోమండల అధ్యక్షులు కోడిగిరి బాబు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు గారు, 6వ వార్డ్ కౌన్సిలర్ కోన్ రెడ్డి యాదయ్య, నాయకులు రావిరాల రాజేంద్రప్రసాద్, సాధక్, జూలూరు వెంకటేష్, జూలూరు మల్లేష్ పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి, నరసింహపురం గ్రామాలలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఉపాధి చట్టాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన విషయాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశంలో పెరిగిపోతున్న అసమానతలు

- **రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ చంద్రకుమార్**



నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో అసమానతలు పెరిగిపో తున్నాయని రాష్ట్ర హై కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. స్థానిక యుటిఎఫ్ టీచర్స్ భవన్ లో ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ సభలో ఆయన మాట్లాడుతూ కొంతమంది చేతిలో బిలియన్ డాలర్లు ఉన్నాయని, పేదలు మరింత పేదలుగానే ఉన్నారని అన్నారు. మోడీ పాలనలో సామాన్యులు, పేదలకు ఎలాంటి మేలు ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. పైగా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే సూచనలు మోడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మళ్ళీ మోడీ పాలనలోకి వస్తె ఎన్నికలుండవని నియంత పాలన ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, చీదల్ల యాదయ్య, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎ. అజీజ్, బాధ్యులు ఎంఎ. జబ్బార్, ఎంఎ. ఖాదర్, యూసుఫ్ జిలానీ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

- **సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలి : బండ శ్రీశైలం**



చండూరు

నవతెలంగాణ- చండూరు

భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న మోడీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎం.డి జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని, మునుగోడు నియోజకవర్గవెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమన్నారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు, సాగు, తాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు. సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం , మండల సహాయ కార్యదర్శి జెర్రీ పోతుల ధనంజయ గౌడ్, బొట్టు శివకుమార్, చిట్టి మల్ల లింగయ్య , ఎండి సలీం , కుమ్మం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, కొల్లు రవి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ను గెలిపించాలనిఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలోఉపాధి హామీ కూలీలతో కలిసి మాట్లాడుతూ, రైతుల కార్మికుల కూలీల పక్షాన పోరాడే సీపీ(ఐ)ఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈరటి వెంకన్న,స్వామి, కొత్తపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు :పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎర్రజెండా పక్షాన పోరాడేసీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు . శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి ఎక్కడ అన్యాయం జరిగిన వారికి అండగా ఉండి పోరాడే అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు యాస రాణి శ్రీను , యాట యాదయ్య , వేముల లింగస్వామి తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : చేతివృత్తిదారులను విస్మరించి వారి హక్కులను కాలరాస్తున్న బీజేపీని అవకాశవాద కాంగ్రెస్ ను ఓడించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కలిమెర గ్రామంలో చేనేత కార్మికులను కలిసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న నాయకుడు జహంగీర్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహిచారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత, కల్లుగీత, మత్స్య, గొర్రెలు, మేకల పెంపకం, ఇనుము, కలప, ఇత్తడి, బంగారం, శిల్పి, మొదలగు సాంస్కృతిక వృత్తులు చేసేవారు రాష్ట్రంలో లక్షలాదిమంది చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని, పదేండ్లుగా బీజేపీప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా,నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సానీకట మండల కమిటీ సభ్యులు జాల రమేష్, కలిమెర శాఖ కార్యదర్శి ముస్కు మారయ్య, ముస్కు రవీందర్ చేనేత, పవర్ లూమ్ కార్మికులు పాల్గొన్నారు.



కట్టంగూర్

చిట్యాల టౌన్ :ప్రజా పోరాటాల సారథి, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి.జహంగీర్ ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఆవరణ లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజెపి ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి, పేదలపై పన్నుల భారం పెంచిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు శీలా రాజయ్యఐతరాజు యాదయ్య మేడి సుగుణమ్మ జిట్ట స్వామి, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల

నకిరేకల్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్ పేర్కొన్నారు. జహంగీర్ గెలుపు కోరుతూ మండలంలోని నరసింహపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నర్రా రాఘవ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప గత ప్రభుత్వాలు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, శాఖ కార్యదర్శి మర్రి ఐక్కయ్య, అంతటి వెంకటయ్య, బచ్చుపల్లి లక్ష్మణరావు, భాస్కర్, చింతల లింగయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ప్రజాధనాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పి కుల మతాలకు మధ్య చిచ్చు పెట్టి రాజ్యాంగాన్ని ప్రశ్నార్థకంగా మార్చిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దదించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో శుక్రవారం సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మతతత్వ బిజెపిని ఓడగొట్టి సిపిఐఎం ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రజాస్వామ్య దేశంలో కుల మతాల మధ్య చిచ్చుపెట్టి విభేదాలు సృష్టిస్తున్న బిజెపిని గద్దె దించాల్సిందేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పట్ల ప్రజలలో అవగాహన చైతన్యం పెంపొందించడానికి ఆర్డీవో శ్రీనివాసులు ఆధర్యంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందితో పట్టణంలో ప్రధానరహదారిలో శుక్రవారం ఎన్నికల అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవడం కోసం ప్రజలలో చైతన్యం అవగాహన పెంపొందించడం కోసం ఈ ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, సీఐ చరమందరాజు,ఎస్సై ముత్తయ్య,ఆర్డీఓ కార్యాలయం సిబ్బంది, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో డ్రైడే నిర్వహణలో భాగంగా మొక్కలకు అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంకతో కలిసి నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ వాతావరణం సమతుల్యంగా ఉండా లన్నా, వర్షాలు పడాలన్నా మొక్కల సంరక్షణ చేపట్టాలని సూచించారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ సుదర్శన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలి

- కమ్యూనిస్టులతోనే అభివృద్ధి సాధ్యం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

ఎంపీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి, కమ్యూనిస్టులను గెలిపించాలని ద్వారానే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి అవుతుందని ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక, సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో జరిగినఎన్నికల ప్రచార సభలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. జహంగీర్ 35 ఏండ్లుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తాగునీరు, సాగునీరు,మూసీనదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు అన్నారు. నీతి, నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు



నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు గెలవడం ద్వారా చట్టసభల్లో ప్రజలవాణిని వినిపిస్తారని తెలిపారు. అవకాశవాదులను ఓడించి 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న తనను గెలిపించాలని కోరారు. నేను గెలిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంట్ సరిహద్దులు తెలవని వ్యక్తులు ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారనివిమర్శించారు.కమ్యూనిస్టులకు ఒకసారి అవకాశం ఇవ్వాలనిఓటర్లకు విజ్ఞప్తి చేశారు.సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులుకోట రమేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మానాయక్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు మధు, యాటల సోమన్న, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కందాల శంకర్‌రెడ్డి, బుర్ర శ్రీనివాస్, జె.నర్సింహారావు, వీరబోయిన రవి, కొప్పుల రజిత, దండ వెంకట్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్‌నాయక్, మండల కమిటీ సభ్యులు శివ వెంకన్న, ఎల్లాంలఅవిలయ్య, నిమ్మలగూటి అబ్బులు, కొప్పోజు సరోజ, జమ్మడగుండ్ల కృష్ణయ్య,కొమ్ము విజయకుమార్, సిగ రవికుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, వజ్జె వినయ్, సైదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పీఓలు,ఏపీఓలకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు

- 46 మంది వెల్ఫేర్ అధికారులతో పర్యవేక్షణ
- పోలింగ్ సిబ్బందికి అన్ని ఏర్పాట్లు పూర్తి
- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పోలింగ్ విధుల అనంతరం పీఓలకు,ఏపీఓలకు వారి ప్రాంతాలకు వెళ్ళుటకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేశామని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీహాల్ నందు స్పెషల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ఇతర ప్రాంతాల నుండి విధులకు వచ్చిన వారిని ఉచితంగా వారి ప్రాంతాలకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. బస్సు రూటు తెలిసే విధంగా బస్సులపై సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాల పేర్లను సైన్ బోర్డులపై రాయాలని తెలిపారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలకు వెళ్లే ఉద్యోగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు.హైదరాబాదుకు వెళ్లే ఉద్యోగులకు చార్జీలతో కూడిన రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఉద్యోగుల రవాణా సౌకర్యాన్ని పరిశీలించేందుకు నలుగురు స్పెషల్ ఆఫీసర్లను, నలుగురు డిప్యూటీ తహసీల్దార్లను, నలుగురు ఆర్టీసీ అధికారులను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ రోజున సిబ్బందికి అన్ని సౌకర్యాలు పరిశీలించడానికి 46 మంది వెల్ఫేర్ అధికారులను నియమించామన్నారు.వెల్ఫేర్ అధికారులు శనివారం అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలన్నారు.ఏఎంఎఫ్, బీఎంఎఫ్ ఏర్పాట్లను పరిశీలించాలన్నారు.విధులు నిర్వహించే ఉద్యోగులకు భోజనం, విద్యుత్,టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, చలువ



పందిళ్ల ఏర్పాట్లను పరిశీలించి పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రూపేందర్‌సింగ్, డీఎండబ్ల్యూఓ జగదీశ్వర్‌రెడ్డి, పంచాయతీరాజ్ అధికారి వెంకటేశ్వర్లు, రవాణాశాఖ అధికారి సురేష్‌రెడ్డి, డీఈఓ అశోక్ ,కలెక్టరేట్ ఏఓ మధుసూదన్‌రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంచర్లనుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-చిలుకూరు

బీఆర్ఎస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోదాడ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్ అన్నారు. మండలకేంద్రంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కస్తూరి నర్సయ్య,మాజీ ఎంపీపీ కొండఅన్నపూర్ణ,పిల్లుట్ల వెంకయ్య, మేకపోతుల శ్రీను,కస్తూరిసైదులు, బెల్లంకొండయాలాద్రి, బెల్లంకొండసైదులు పాల్గొన్నారు.

'పీవీ.రావు ఆశయ సాధన కోసం కృషి చేయాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పీవీ.రావు ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని మాలమహానాడు జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు పోతులజ్ఞానయ్య అన్నారు.శుక్రవారం పట్టణములోని గోవిందపురంలో జరిగిన పీవీ.రావు జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో లేని రిజర్వేషన్లు చెల్లవని తెలియజేస్తూ ఉమ్మడి రిజర్వేషన్లు పెంచేదాకా ఎస్సీలందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు కార్యదర్శి చప్పిడిసావిత్రి, జిల్లాఅధ్యక్షురాలు రమణ,హుజూర్‌నగర్ మండల అధ్యక్షురాలు సంధిస్వర్ణ, బత్తులపద్మ పాశం కోటమ్మ పీవీ.నర్సింహారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మద్దిరాల

పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లోకి వివిధ పార్టీల నుండి వలసలు భారీగా జరుగుతున్నాయి.మండలంలోని రెడ్డిగూడెం లో శుక్రవారం బీఆర్ఎస్ నుండి సుమారు 25 కుటుంబాలు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య అధ్యక్షతన పార్టీ మంలఅధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి చామలకిరణ్‌కుమార్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో దగ్గుల శివయ్య, దగ్గుల లింగయ్య, దగుల ఉమేష్, బరపటి ముత్తయ్య,బరపటి నరేష్, గుండాల మల్లయ్య, ఉయ్యాల గణేష్, షేక్ గౌసియా, జంపాల పద్మ, తునికి రజిత రమేష్,బరపటి నగేష్, కూజ సురేష్, పెద్ది వెంకన్న, బరపటి రమేష్, బరపటి మల్లయ్య, తదితరులుఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బూర్గుల జ్ఞాన స్వరూప్,రెటినేని వెంకటయ్య, రేటినేని జెన్నయ్య,కూజ ఎల్లేష్, తీగలి వెంకన్న యాదవ్,నల్లాని సోమేశ్వరరావు, దుగ్యాల కిషన్‌రావు,హసానబాద కనకాచారి పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వాసవి వనిత లెజెండ్‌ల ఆధ్వర్యంలో ఊరే వెంకయ్య ఇందిరా సహకారంతో మదర్స్ డే సందర్భంగా ఊరే ఆదెమ్మ జ్ఞాపకార్థం పట్టణంలోని మైలవరపు రాజ్యలక్ష్మికి జీవనోపాధి కోసం కుట్టు మిషన్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఊరేవెంకయ్య మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ వారి జీవనోపాధికి తమ క్లబ్ తోడ్పడుగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, కార్యదర్శి చేపూరి వాణి ,కోశాధికారి తమ్మనసుజాత, గర్రె శ్రీదేవి, వంకాయల లక్ష్మీ, సోమిశెట్టి స్రవంతి, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పలరామ్,నరేశ్, కార్యదర్శి నర్సింహారావు, సతీష్, నర్సింహారావు పాల్గొన్నారు.



చామలను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామలకిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ పట్టణంలోని 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందుకూరి కుమార స్వామి, కందుకూరి విశ్వేశ్వర్, బోర్ల వంశీ,గోపాల్ దాస్ రాజు, పానుగంటి గణేష్, వనగండ్ల సాయిబాబా,కందుకూరి రమేష్, ఉడుగు సుధాకర్, కందుకూరి తిరుమలేష్, పేరాల నర్సింగరావు, వనగండ్ల సోమయ్య, గంట బక్కులు బోడ అజయ్ ఉడుగు రోహిత్,ఉడుగు సిద్ధార్థ,కందుకూరి అజయ్, కందుకూరి సంతోష్,కందుకూరి ద్రావిడ్, ఊడుగు చరణ్, కందుకూరి చందు, కందుకూరి లోకేష్, కందుకూరి తేజ పాల్గొన్నారు.

కిటకిటలాడిన బంగారం దుకాణాలు



నవతెలంగాణ-సూర్యాపేట

అక్షయ తృతీయ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని నగల దుకాణాలన్ని మహిళలతో కిటకిటలాడాయి.అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని నమ్మే మహిళలు అక్షయ తృతీయను పురస్కరించొని ఉన్నంతలో ఎంతో కొంత బంగారం కొనుగోలు చేశారు.దీంతో అలంకార్ రోడ్డు,బొడ్రాయిబజార్ ప్రాంతాల్లో నగల దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి. గురువారం బంగారం ధర కేడీఎం రూ.67వేలు, బిస్కట్ బంగారం రూ.73500లు ఉండగా శుక్రవారం అక్షయ తృతీయ సందర్భంగా రూ. 1500ల వరకు పెరిగి కేడీఎం రూ.68500, బిస్కట్ రూ.75300లకు చేరుకుంది. బంగారం ధర పెరిగినప్పటికి దుకాణాలకు వచ్చిన మహిళలు తమ ఉన్న కొద్దిపాటు డబ్బులతో వచ్చినంత వరకే బంగారం కొనుగోళ్ళు చేయడం కనిపించింది.ఇదిలా ఉండగా మరి కొందరు తమకు ఉన్నంతలో ధానధర్మాలు చేశారు.

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న,బీసీ కులానికి చెందిన క్యామ మల్లేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరికిశోర్‌కుమార్ కోరారు.శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్‌పరిధిలోని గాంధీనగర్ నుండి తిరుమలగిరి తెలంగాణ చౌరస్తా వరకు నిర్వహించిన భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు రైతులకు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేశారని చెప్పారు. రాజకీయ కక్షలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్,



జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జాదీపిక యుగంధర్‌రావు, బీఆర్ఎస్ తిరుమల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, దూపటి రవీందర్, మోడెపు సురేందర్, కందుకూరి ప్రవీణ్, బాబు, ఆనంగందుల మల్లేశ్ పాల్గొన్నారు.

కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మునగాల



మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐఎం, కాంగ్రెస్‌ల ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,నాయకులు నల్లపాటిశ్రీనివాస్, కొప్పుల జైపాల్‌రెడ్డి, వుప్పులజానికిరెడ్డి,ఎలకానరేందర్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, వీరరాఘవరెడ్డి, నందిగామసైదులు,మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కోదాడరూరల్ :కూటమి బలపరిచిన నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే నలమాల ఉత్తమ్‌పద్మావతిరెడ్డి కోరారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ప్రజా పాలన రావాలంటే ప్రతి ఒక్కరు వస్తాం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మహబూబ్ జానీ, పట్టణ అధ్యక్షుడు వంగవీటిరామారావు,మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు, దాదావలి ఖాశీం, సత్యనారాయణ, మల్లారెడ్డి,అఖిల్‌రెడ్డి,ప్రసాద్,భూపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మునగాల

బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆకుపాముల,మాధవరం, ఈదులవాగుతండాలో ఆ పార్టీ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకుపాముల సింగిల్ విండో చైర్మెన్ వల్లపురెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ మోస పూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.కారు గుర్తుకు ఓటేసి కృష్ణారెడ్డిని మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు తొగరు రమేష్,ఎలకా వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం

పెన్‌పహాడ్ : కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ మండలనాయకులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని తమ ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండలి జ్యోతిపిచ్చయ్య, నాయకులు యోగి, ఆకారపు సైదులు, మధు, సందీప్, సతీష్, వేణు, పవన్, నర్సిరెడ్డి, బ్రహ్మాచారి,సాయి, కన్నయ్య జానకిరాములు, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంక్ సేవలను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-మేళ్లచెర్వు

సహకారబ్యాంకుల ద్వారా రైతులతో వివిధ వర్గాల వారికి అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మేళ్లచెర్వు సహకార కేంద్ర బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అబ్దుల్‌రఫీ అన్నారు.శుక్రవారం కందిబండ, గుడిమల్కాపురం గ్రామాలలో సహకారబ్యాంకు మేళ్లచెర్వు శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.బ్యాంక్ ద్వారా వ్యవసాయ అనుబంధ రుణాలతో పాటు గోల్డ్‌లోన్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు,లాకర్‌సదుపాయం కల్పిస్తున్నట్టు తెలిపారు.బిజినెస్‌లోన్స్, రైతుపిల్లలు విదేశాలలో విద్య నభ్య సించేందుకు వేగంగా రుణాలందిస్తున్నట్టు పేర్కొన్నారు.సహకార బ్యాకు ద్వారా అందిస్తున్న సేవలను ఉమ్మడి మేళ్లచెర్వు మండలప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ సతీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బ్రహ్మారెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని గుండ్లపల్లికి చెందిన ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడు గుండా బ్రహ్మారెడ్డికి శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన విషయమై ఆయన మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నానని తెలిపారు.నేటి నుండి పార్టీకి తనపూర్తి సహకారం ఉంటుందన్నారు.నియోజకవర్గంలో తనఅనుచరులందర్ని కాంగ్రెస్‌లో చేర్పిస్తానని తెలిపారు.

'మతోన్మాద బీజేపీని ఓడించాలి'



నవతెలంగాణ-మునగాల

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్‌రెడ్డి కోరారు.శుక్రవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల వస్తువుల ధరలను పెంచి ప్రజలపై భారాలు మోపిందని విమర్శించారు. రాబోయేకాలంలో రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో ఉందన్నారు.ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పాలని సూచించారు.కాంగ్రెస్ నల్లగొండపార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అధికమెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటిశ్రీనివాస్, నాయకులు ఉప్పులజానకిరెడ్డి, ఉప్పులమట్టారెడ్డి, ఉప్పుల శ్రీనివాసరెడ్డి,సిరికొండ చంద్రయ్య దేవరం శ్యామ్‌సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి రణపంగకృష్ణ కోరారు.మండలపరిధిలోని దూపాడు గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం రఘువీర్‌రెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలకమిటీ సభ్యులు గుంజవెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చి రాములు, నాయకులు మాతంగి సోమయ్య, మాతంగి లచ్చయ్య గుంజ సుమీల, వెంకన్న, వెంకటేశం, స్వప్న, నాగమ్మ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కౌన్సిలర్ కోట మధు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో 22వ వార్డు కౌన్సిలర్ కోట మధు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని,పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటేసే విధంగా చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, టీపీసీసీ డెలిగేట్స్ లక్ష్మీనారాయణరెడ్డి, ఎర్నేని వెంకటరత్నంబాబు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందులకోటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు వంగవీటి రామారావు, బ్రహ్మం, నిరంజన్,చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

వామపక్ష పార్టీలు, బలపర్చిన ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి, కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి, ఖమ్మంపాటిరాము, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, బచ్చలికూరి రామ్‌చరణ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం చివ్వెంల మండలకేంద్రంలో నిర్వహించిన సీపీఐ,సీపీఐ(ఎం) కార్యకర్తలసమావేశంలో వారు మాట్లాడారు.ఈ సమావేశంలో నాయకులు రేగటిలింగయ్య, సిర్పంగిగామయ్య, నేరేడువెంకటరత్నం, బొప్పనిసులేమాన్, బాబు పాల్గొన్నారు.

నేటి నుండి 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-తిరుమలగిరి

పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంతంగా నిర్వహించేందుకు మే 11 శనివారం సాయంత్రం 6 గంటలకు నుండి 14 మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ శుక్రవారం తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల కారణంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున శనివారం సాయంత్రం 6:00 నుండి తిరుమలగిరి మండలంలోని గ్రామాల్లో, పట్టణ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమావేశాలు గాని, సభలు గాని, ర్యాలీలు నిర్వహించడం నిషేధించామన్నారు.జనం గుంపులు గుంపులుగా, అయిదుగురు కంటే ఎక్కువ సమూహంగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి ప్రచార నిర్వహించడం కానీ, పదునైన ఆయుధాలు, కర్రలు, కత్తులు, రాళ్ల వంటివి వెంట తీసుకెళ్లడాన్ని నిషేధించామన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

నవతెలంగాణ-అర్వపల్లి

మాజీమంత్రి దామోదర్ రెడ్డిని విమర్శించే స్థాయి జగదీశ్‌రెడ్డికి లేదని, స్థాయిని మరిచి విమర్శించవద్దని తస్మాత్ జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానందచార్యులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పార్టీ కోసం తన ఆస్తిని పంచిన నాయకుడు దామోదర్‌రెడ్డి అని, సొంతిండ్లు లేని జగదీశ్‌రెడ్డి రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని ఎలా సంపాదించాడని ధ్వజమెత్తారు.స్థాయిని మరిచి మాట్లాడితే గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులను తిరగనివ్వమన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేశ్, సిగ నజీర్, మేకల రాంబాబు,సంపత్, రాజు, కోటి పాల్గొన్నారు.

దూపహాడ్‌లో కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన బీఎస్పీ, బీఆర్ఎస్‌లకు చెందిన నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి సురేష్ రావు కాంగ్రెస్ కండువా పంపి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు పిన్నని సైదులు, గోపగాని వెంకన్న, బీఎస్పీ గ్రామశాఖ అధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్యాంసన్, నన్నపంగ జయరాజు, చింతమల్ల నాగమణి, పబ్బతి సైదులు, మాతంగి సైదులు, మేకల సుధాకర్, మేకల శ్రీను, మేకల యేసు, ముదిగొండ నాగయ్య మాతంగి హుస్సేన్, గుగ్గిళ్ళ సైదులు, బీఎస్పీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నన్నపంగ సైదులు, నన్నపంగ కిరణ్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్తి కేశయ్య, దొంగరిసైదులు,పెదపోలు సునీల్, బిట్టు భాస్కర్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ మండలాధ్యక్షుడు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చుక్కెదురైంది. ఎంపీ ఎలక్షన్లు దగ్గర పడుతున్న కొద్ది నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు సజ్జాపురం, చెరువుతండా, దేవుళ్ళతండా సర్పంచులు, జానపాడు ఎంపీటీసీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తీగల శేసిరెడ్డి ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా ఆ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు మలిమంటి దర్గారావు, రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అచ్చమ్మ,కో-ఆపరేటివ్ డైరెక్టర్ కొనతంఅప్పిరెడ్డి, తీగల వెంకట్‌రెడ్డి లతో పాటు పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం రాత్రి రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఎంపీ ఎన్నికల్లో స్థానికంగా సమిష్టిగా కృషి చేసి అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి మండలం నుండి మెజారిటీ ఇవ్వాలని మంత్రి కోరారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింహారావు, కో ఆప్షన్ సభ్యుడు వాజిద్, బొడ్డుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలతో రాజకీయ ప్రచారం మానుకోండి

- బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పిల్లలతో రాజకీయ ప్రచారాలు మానుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా హక్కు చట్టం వచ్చి 15 ఏండ్లు దాటుతున్నా, తరగతి వారి విద్యా సామర్థ్యాలు అందించడంలో, మౌళిక సదుపాయాల కల్పనలో, భోదన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణలో పూర్తిగా విఫలమైన రాజకీయ పార్టీల నాయకులకు ఓట్లు అడిగే అర్హతలు లేవని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో "విద్యా వ్యవస్థ ఎమర్జెన్సీ" లో ఉందని, వచ్చే జూన్ నుండి విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం పూనుకోవాలని ఆయన కోరారు. విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న జహంగీర్



నవతెలంగాణ-మోటకొండూర్

సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ ప్రచారంలో దుసుకెళ్తున్నాడు. అధికార పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ మరియు రాష్ట్రానికి సంబంధించిన బిఆర్ఎస్ పార్టీలను తలదన్నే రీతిలో నిర్విరామంగా భువనగిరి పార్లమెంట్ కు సంబంధించిన ప్రతి నియోజకవర్గంలోని అన్ని పట్టణాలను, ప్రతి చిన్న గ్రామాన్ని కూడా వదలకుండా మరియు మారుమూల గ్రామాల్లో కూడా ఎండ వాన ఏది లెక్కచేయక ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ స్థానిక అభ్యర్థి అవ్వడం వల్ల ప్రతి గ్రామం మూల మూలన తెలిసిన వారు ఉండడం వల్ల ప్రతి ప్రాంతంలో అత్యంత ఆదరణను చవిచూస్తూ ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. రోజుకో పార్టీ మారుతున్న అవకాశవదులను ఓడించి విద్యార్థి దశ నుండి కూడా ఎర్రజెండా నీడను విడవని నిశ్వర్థానాయకున్ని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

బీజేపీ ప్రజలకు శత్రువు.. కార్పొరేట్లకు మిత్రువు

- బీజేపీ ప్రజల పాలిట శాపంగా మారింది
- సీపీఐ(ఎం) కేంద్ర నాయకులు సాయిబాబు
- హోరెత్తిన మునిపంపుల.. జేజేలు పలికిన జనం
- జహంగీర్ సొంత గ్రామంలో అపూర్వ ఆదరణ



నవతెలంగాణ-రామన్నపేట

బీజేపీ ప్రజలకు శత్రువు కార్పొరేట్లకు మిత్రువు అని, బీజేపీ ప్రజల పాలిట శాపంగా మారిందని సీపీఐ(ఎం) కేంద్ర నాయకులు సాయిబాబు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని మునిపంపుల గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ ఎన్నికల ప్రచార సభ ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సభ కు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) కేంద్ర నాయకులు సాయిబాబు పాల్గొని మాట్లాడారు. పదేండ్లు దేశాన్ని పాలించిన బీజేపీ ప్రజల పాలిట శాపంగా మారిందని ఆయన విమర్శించారు. రైతులు, కార్మికులు, కూలీలు, దళితులకు వ్యతిరేకంగా పని చేశారని ఆయన ఆరోపించారు. ఆధాని, అంబాని లాంటి కార్పొరేట్లకు లాబాలు తెచ్చే విధానాలు తప్ప పేదలకు మేలు చేసింది ఏమీ లేదనీ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన కోరారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని ఆయన తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమించే జహంగీర్ ను గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. డబ్బు ప్రలోభాలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను దండుకుని మళ్ళీ ప్రజలను వంచించాలని చూస్తున్న పాలక పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ మునిపంపుల బిడ్డగా పార్లమెంట్ కు పోటీచేసే అవకాశం వచ్చినందున ఈ ప్రాంత ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన చేతులెత్తి అభ్యర్థించారు. నిస్వార్థంగా, నిజాయితీగా గత ముప్పై ఐదు సంవత్సరాలు ప్రజా జీవితంలో ఉండి ప్రజల కోసం ఉద్యమించానన్నారు. గెలిస్తే రామన్నపేట మండలానికి గోదావరి నీళ్ళు తీసుకువస్తానని, మూసీ ప్రక్షాళనకు పార్లమెంటులో ప్రశ్నిస్తానని అన్నారు. గ్రామ గ్రామానికి డిజిటల్ లైబ్రరీ ఎర్పాటుకు కృషి చేస్తానని, మునిపంపుల గ్రామమే నాకు రాజకీయ పాఠశాల అని అన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోకరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ ప్రజలు మతాలు కులాలుగా విడిపోవద్దని, కేంద్ర పాలకులు ప్రజలను విడగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, ఈసారి వారు గద్దెనెక్కితే ప్రజలు అధోగతి పాలు కాక తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కందుల హనుమంతు, జంపాల అండాలు, తాళ్ళపల్లి జితేందర్, భూడిద భిక్షం, తలుపునూరి చంద్రశేఖర్, ఉమాపతి, రమేష్, గంటేపాక శివ కుమార్, మేడి బాషయ్య ఉన్నారు.



అవకాశవాద పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ఎన్నికలొచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కినాక ప్రజలను పట్టించుకోని అవకాశవాద రాజకీయ పార్టీలను భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి నిరంతరం ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మే 13న జరిగే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి అధ్యక్షత వహించగా ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు పులిగిల్ల మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, శాఖ సహాయ కార్యదర్శి మారబోయిన నరసింహ, మాజీ ఎంపీటీసీ బుగ్గ ఐలయ్య,మాజీ సర్పంచ్ బుగ్గ దేవమ్మ,సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, వరికుప్పల యాదయ్య, వడ్డెమాని వెంకటయ్య, వేముల చంద్రయ్య, వరికుప్పల శంకరయ్య, నాయకులు వేముల అమరేందర్,వరికుప్పల, మల్లేశం వడ్లకొండ శంకరయ్య,దొడ్డి యాదగిరి, కొమ్మిడి రఘునాథ్ రెడ్డి, ఈర్ల రమేష్, వేముల ఆనంద్,కొమ్మిడి కృష్ణారెడ్డి, వేముల ముత్తయ్య,కళ్లెం రఘుపతి రెడ్డి, మారబోయిన ముత్యాలు, బొడ్డు రాములు,వేముల నాగరాజు,వేముల యేసయ్య,వడ్డెమాని మధు, వరికుప్పల సతీష్, నరసింహ,వడ్డెమాని రవి, వేముల జ్యోతిబస్, బుగ్గ ఉదయ్ కిరణ్, మల్లేశం, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

చామలను గెలిపించండి: ఎమ్మెల్యే

పలు చోట్ల కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వలిగొండరూరల్



ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని వెల్వర్తి, ఆరూర్, ప్రొద్దటూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని రెడ్లరేపాకకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామలనుంచి సుమారు 300 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తి రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, గుజ్జం లక్ష్మారెడ్డి, బాథరాజు బాల నర్సింహా, గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, నోముల మల్లేష్, బట్టిని సహదేవ, సోలిపురం సాగర్ రెడ్డి, కంకల కిష్టయ్య ఎమ్మె లింగ స్వామీ, పల్లెర్ల సుధాకర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మైలార్‌గూడెంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు కాదూరి భానుచందర్, మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ కాదూరి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గోపాల యాదగిరి, మండల నాయకులు పసుల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ బండి రాములు, తదితరులు పాల్గొన్నారు.



ఆలేర్‌టౌన్: పట్టణంలోని బృందావన్ కాలనీలో కాంగ్రెస్ పట్టణ కమిటీ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ గుత్త శమంతారెడ్డి, కాంగ్రెస్ నాయకులు భానూరి శేషగిరిరావు, బరిగే శ్రీనివాస్, ముదిగొండ శ్రీకాంత్, రఘురాం, శివ, వంశీ, భారతమ్మ, పద్మ, మంగలత, యాదగిరి పాల్గొన్నారు.



ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రతి షాపు,పండ్ల దుకాణాలు,ఆటో డ్రైవర్లను కలిసి చేయి గుర్తుకు ఓటు గెలిపించాలని కోరారు. టీ హొటల్ లో టీ చేసి ఓటర్లకు, కార్యకర్తలకు ఇచ్చారు ,బస్ స్టాండ్ లో ప్రయాణికుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికలలో బీర్ల ఐలయ్యను 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ఇప్పుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం ఎస్ విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు,సాగర్ రెడ్డి, ఎం ఏ ఏజాజ్, పాము అనిత ,ఐల లతా, ఇందిరా మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు చౌటుప్పల్ వైస్ఎంపీపీ ఉప్పు భద్రయ్య ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్ నాయకులు బోడిగె ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ డిల్లి జనార్ధన్ రెడ్డి మునూరు కాపు సంగం ప్రధానకార్యదర్శి కేశెట్టి కృష్ణ రజక సంఘమ్ అధ్యక్షులు బాతరాజు వెంకటేష్ విశ్వకర్మ మనిమయ సంగం అధ్యక్షులు పంతంగి బిక్షమా చారి ఉన్నారు.

రాజాపేట: మండల మాజీ వైస్ ఎంపీపీ, రేణిగుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రంగల్ల కృష్ణ తన అనుచర వర్గంతో శుక్రవారం ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భారీగా తన అనుచర వర్గంతో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన పందుల అశోక్‌గౌడ్ రెండు నెలల క్రితం కిడ్నీలు చెడిపోయి చనిపోయాడు. 2006-07 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అశోక్‌గౌడ్ స్నేహితులు ఏర్పాటుచేసిన రూ.93 వేలను శుక్రవారం పోస్టాఫీసులో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి అశోక్ భార్య, కుమార్తెకు బాండు అందజేశారు.

ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ ఆత్మకూర్(ఎం)

పేదవాన్ని దోచి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ.. పేద మధ్యతరగతి కుటుంబాలపై అనేక భారాలు మోపుతున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తీగల సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన నీతి నిజాయితీ గల ఎండి జహంగీర్ గెలిపించుకుంటే చట్టసభల్లో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనందు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకన్న పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం పార్టీ జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్ మండల నాయకులు భాష బోయిన రాములు, బుగ్గయ్య, గున్నబోయిన స్వామి, తుమ్మలగూడెం యాదయ్య, కందడి వెంకటరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, హైమద్, రామ్ రెడ్డి, యాదిరెడ్డి, స్వామి పాల్గొన్నారు.

తుర్కపల్లి: ప్రజల మనిషి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ కోరారు. తుర్కపల్లి మండల కేంద్రంలో జరిగిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక మధ్య పెట్టేందుకు మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చేందుకు పూనుకుంటున్నదని అన్నారు. కాబట్టి ప్రజా సమస్యల పై పోరాటాలు చెసే జహంగీర్‌నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఈశ్వర్ రావు, కిషోర్, మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సీపీఐ(ఎం) మండల నాయకులు కొక్కొండ లింగయ్య తలారి మాతయ్య గడ్డమీది నరసింహ తూటి వెంకటేశం పాల్గొన్నారు.



తుర్కపల్లిలో..

ప్రజా ఉద్యమ నాయకున్ని గెలిపించండి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-వలిగొండ

ప్రజా ఉద్యమ నాయకుడు, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వలిగొండ పట్టణం మరియు వెంకటాపురం, వేములకొండ, అరూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో గత 35 ఏండ్లుగా ప్రజల్లో ఉంటూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న జహంగీర్ పట్ల ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, చీర్క శ్రీశైలం రెడ్డి,కల్యూరి రామచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, పట్టణ సీనియర్ నాయకులు కొండూరు సత్తయ్య, మండల కమిటీ సభ్యులు ఏలే కృష్ణ, కవిడే సురేష్, కర్ణకటి యాదయ్య, నాయకులు కంబాలపల్లి వెంకటేశం, వేముల లక్ష్మయ్య, రాపోతు వెంకులు, షాహిద్, పిట్టల అంజయ్య, వేముల జ్యోతి బస్, గంగాపురం వెంకటేశం, పెద్దబోయిన కాంతయ్య, కంబలపల్లి మహేష్, మల్లేశం పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి..



భువనగిరి అర్బన్..

భువనగిరి అర్బన్: నిరంకుశ బీజేపీని గద్దెదించి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని విద్యానగర్, కిసాన్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి చేస్తారని ప్రజలు అధికారమిస్తే రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరుస్తూ నిరంకుశ పాలన కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఎస్ ఆశాలత, వనం రాజు, బందేల ఎల్లయ్య, చింతల శివ, లక్ష్మయ్య, కాసు మాధవి ,కల్లూరి నాగమణి, నరేష్ మారన్న ,మల్లేష్, ఎండి గులాం నజీర్ ,ఎండి అక్మల్ పాష, గుమ్మల్ నజీర్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా మండల పరిధిలో పిల్లాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడారు. ప్రజా వ్యతిరేక బీజేపీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. సీపీఐ(ఎం)కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గూడూరు బుచ్చిరెడ్డి పత్తి బిక్షపతి అందేలా స్వాతి పాల్గొన్నారు.

గుండాల: అవకాశవాదులను ఓడించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీరును గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రజలను కోరారు. శుక్రవారం గుండాల మండలంలోని పెద్దపడిశాల, తుర్కల శాపురం, నూనెగూడెం, సీతారాంపురం, మరిపడిగ, మాసానిపల్లి, వెల్మజాల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండీ ఖలీల్, మల్లెబోయిన బాలయ్య, కొలిచెలిమ అబ్బయ్య, బత్తిని భిక్షం, అనంతుల రామయ్య, అంజయ్య పాల్గొన్నారు.

పోచంపల్లి: మతతత్వ బీజేపీ ప్రభుత్వాన్ని గాద్దె దించాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. శుక్రవారం భీమనపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మండల కమిటీ సభ్యులు కలుకూరి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి, గుణి మల్లేశ, బూరుగు నరసింహ చెరుకు చంద్రయ్య, గూని వంశీ పాల్గొన్నారు,

ఆలేరుటౌన్: ఆలేరు పట్టణంలోని రామ్ శివాజీ నగర్, పెద్దమ్మవాడ, రంగనాయక వీధిలో జహంగీర్ గెలుపు కోరుతూ సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, సీఐటీయూ నాయకులు మొరిగాడి రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ బాలరాజు, ఎండి అమీర్, నరేష్ ,ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మహబూబ్ పాల్గొన్నారు.

క్యామ మల్లేశంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్



భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణకేంద్రంలోని 11,12 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరిలో క్యామ మల్లేశం గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఉడుగు మల్లేశ్‌గౌడ్, తాడూరి పరమేశ్, మలిగె బాలకృష్ణ, రెడ్డమోని మల్లేశం, గోశి శ్రీనివాస్, ఎరుకలి మల్లేశ్‌గౌడ్, తొర్పునూరి పరమేశ్, బాలరాజు, సత్యం, జానీ, విజయ్, శ్రీకాంత్, రమేశ్, రాజు, నర్సింహ, సాయి, భాస్కర్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని భోగారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్దుల రమేష్, కూనూరు శ్రీనివాస్, వనం నరసింహ, కోడి పాండునాథ్, మధ్యపురి పద్మయ, కందగట్ల శ్రీనివాస్, గుర్రం వెంకటరమణ, బొడ్డుపల్లి రాజు, గుర్రం ముత్తయ్య, మేడి నరసింహ, కూనూరు ఆంజనేయులు, చెరుకు రాజు, యాదయ్య మల్లేశం పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నాయకుల అరాచకాలు తగ్గాలి'

నవతెలంగాణ-అడ్డగూడూరు

కాంగ్రెస్ నాయకుల అరాచకాలు తగ్గాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వళ్లంబట్ల శ్రీనివాస్ రావు అన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే ఎవరు అయితే దాడికి పాల్పడ్డారో వారిపై స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవ తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అతని వెంట సీపీఐ(ఎం) మండల కమిటీ చిత్తలూరి మల్లయ్య, శ్రీను, స్వామి ఉన్నారు.

విశ్వాసనీయతను కోల్పోయిన కాంగ్రెస్

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవక ముందే ప్రజల విశ్వసనీయత కోల్పోయిందని, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం భువనగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏదో జరుగుతుందని ప్రజలు ఆశపడ్డారని, హస్తం పార్టీ అసలు నిజస్వరూపం తెలుసుకుని జనం ఆవేదన చెందుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశ్ బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి అని, రాజకీయాల్లో అపార అనుభవం ఉందని, గెలిపిస్తే ప్రాంత అభివృద్ధి కోసం క్రుషి చేస్తారని, కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, సురేష్, విజయ్, పాల్గొన్నారు.

తాటి, ఈత చెట్ల తొలగింపుపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

రాయగిరి పరిధిలో ఉన్న కుమ్మరి మన్యంలో సుమారు 60 ఈత చెట్లు 8 తాటి చెట్లను రాయగిరికి చెందిన కొంతమంది వ్యక్తులు రాత్రికి రాత్రి జేసీబీలతో తొలగించారని శుక్రవారం గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీద చంద్రయ్య గౌడ్ తెలిపారు. గీత వృత్తిపై ఆధారపడి జీవించే కార్మికుల తాటి చెట్లను తొలగించి జీవనోపాధి దెబ్బతీశారని వారన్నారు. తొలగించిన వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు సుధా గాని పెద్ద నరసింహ, సుధా గాని బాల మల్లేష్, దాసరి వెంకటేష్ సారా నరసింహ పాల్గొన్నారు.

చామల సతీమణి ప్రచారం

నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల్ కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక ఓట్ల మేజరిటి తో గెలిపించండి అని ఆయన సతీమణి డింపుల్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని బీబీనగర్ మండల కేంద్రంలో నిర్వహించినారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణిత పింగాల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, ఫోటోల శ్యామ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి, నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, లక్ష్మయ్య, మల్లగారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనం మనిషి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్



నవతెలంగాణ-బీబీనగర్

ప్రజలు పారదర్శకంగా వినియోగించుకోవలసిన ఓటును మద్యం, మనీతో కొనుగోలు చేయడానికి ఓటర్లను ప్రలోబాపెట్టడానికి వస్తున్న పార్టీలను పాతరెయ్యాలని, ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే జనం మనిషి జాహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మక్తానంతారం, పల్లెగూడెం, రుద్రవెల్లి, చిన్న రావులపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రజల కోసం 35 ఏండ్లుగా పాటుపడుతూ జైలులను సైతం లెక్కచేయకుండా ప్రజల పక్షపాతిగా కృషి చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కమ్యూనిస్టుల త్యాగాల వల్లే తెలంగాణ నైజాం నిరంకుశ పాలన నుండి విముక్తి అయిందన్నారు.కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా ప్రజలకు అనేక హక్కులు వచ్చాయన్నారు. పార్లమెంట్లో నిలదీసే సభ్యులు లేకపోతే మరింత గడ్డు పరిస్థితి ఎదుర్కోవాల్సి ఉంటుందని కావున కమ్యూనిస్టుల బలం పార్లమెంట్లో పెరిగితే దేశానికి శుభసూచకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల నాయకులు బండారు శ్రీరాములు, వెంకటేష్, కిరణ్, ఎస్‌డి. ఉమార్, పర్వతాలు, అంజయ్య, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి

- ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ లింగా అరుణ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ లింగా అరుణ కోరారు. శుక్రవారం వారు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధతో కలిసి భువనగిరి పట్టణంలో సీపీఐ(ఎం) అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగా అరుణ మాట్లాడుతూ.. బీజేపీ దేశంలో పదేండ్లుగా అధికారంలో ఉండి, రైతాంగ వ్యతిరేక ఉద్యోగ పెన్షనర్ల సీనియర్ సిటిజన్లో వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసిన బిజెపికి నో పెన్షన్.. నో ఓటు అని అన్నారు. 2016లో హయ్యర్ పెన్షన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను అమలు చేయకుండా రివ్యూ పిటిషన్ ద్వారా 2014 కన్నా ముందు రిటైర్ అయిన వారికి ఆప్షన్ ఇచ్చే అవకాశాన్ని తిరస్కరించిందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ బదులు ఓల్డ్ పెన్షన్ అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల ఫ్రీజ్ చేసిన డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, సీనియర్ సిటిజెన్లకు రద్దు చేసిన రైల్వే ప్రయాణ రైతులకు పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, నాయకులు బందేల ఎల్లయ్య, బోడ భాగ్య, కల్లూరి నాగమణి, నరసమ్మ, లలిత, మర్రన్న, లక్షమయ్య , నరేష్, బి మల్లేష్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి చేరికలు



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఖుదాభాక్షపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండిబీఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్,మునగాల నారాయణ రావు,మండల అధ్యక్షులు శంకర్ యాదవ్,మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి గారు, పిఎసిఎస్ చైర్మెన్ పందుల యాదయ్య గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-మద్దిరాల



కార్మికుల హక్కుల కోసం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని రెడ్డిగూడెంలో ఉపాధికూలీల వద్ద ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ పేద ప్రజల ఉపాధి కోసం పోరాటాలు నిర్వహించిన జహంగీర్‌ను గెలిపిస్తే మన హక్కుల కోసం పార్లమెంట్‌లో పోరాడుతారన్నారు.ఈ కార్యక్రమంలో బూర్గుల రాజారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి

- సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రశ్నించే గొంతులకు అవకాశం కలిపిస్తే చట్టసభలో ప్రజల వాణి వినిపిస్తామని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని తాటిపాముల, తిరుమలగిరి మెయిన్ సెంటర్‌లో జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడారు.కమ్యూనిస్టులను గెలిపిస్తే చట్టసభలో ప్రజల వాణి వినిపిస్తారఅన్నరు.తమ ఆస్తుల రక్షణ, డబ్బు సంపాదన, పదవుల కోసం, పార్టీలను మార్చే, అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించి, ప్రజాసమస్యలపై నిరంతరం పనిచేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఈ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి గెలచిన నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకే తప్ప , ప్రజలకు చేసిందేమి లేదన్నారు.డబ్బులతో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన నాయకులు తమ ఆస్తుల రక్షణ, వ్యాపారాలు, డబ్బు సంపాదన తప్ప, ప్రజల కోసం పనిచేసిన పరిస్థితి లేదని, అధికారం, కాంట్రాక్టుల కోసం అనేక పార్టీలు మార్చి, పదవే పరమావధిగా నీతి మాటలు, చెపుతూ డబ్బు మూటలతో, మాయమాటలతో, ప్రజల ముందుకొస్తున్న అవకాశవాదులను, ప్రజలు గమనించి ఓడించాలని కోరారు. ఈ నియోజకవర్గంలో, సాగు, తాగు నీరు, విద్య, వైద్యం, కంపుకొడుతున్న మూసి నీటితో, ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్యన ఉంటూ, ప్రజల కోసం పనిచేస్తూ, ప్రజా సమస్యలే వ్యాపకంగా 35 ఏండ్లుగా ప్రజా సమస్యలపై, పోరాటాలు నిర్వహిస్తూ, పార్టీ ఆశయం కోసం పనిచేస్తున్న, ప్రజా నాయకుణ్ని ప్రజలు గుర్తించి, ఆదరించాలని, ప్రజా సమస్యలు పార్లమెంట్ లో వినిపించేందుకు నా గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం పై ఓటువేసి, ఆశీర్వదించి, అధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున ప్రజలు ఎండి జహంగీర్‌కు ఘనస్వాగతం పలికారు.పార్టీ మండల కార్యదర్శిగుమ్మడవెల్లి ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల ప్రచారసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, రాష్ట్ర నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, సీఐటీయూ రాష్ట్ర నాయకులుసోమన్న, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు జగదీష్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య,మిట్టపల్లి లక్ష్మీ, వనంసోమయ్య, బందెల అబ్రహం, నాయకులు భిక్షం, శ్రీను, రాములు,షేక్ మైబూబి పాల్గొన్నారు.

63 చెల్లుబాటు...6 తిరస్కరణ

- 13 వరకు ఉపసంహరణకు గడువు
- 4.63 లక్షల ఓటర్లు
- 27న బ్యాలెట్ పేపర్ ద్వారా పోలింగ్
- జూన్ 5న కౌంటింగ్
- జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికకు ఈనెల 2న నుండి 9 వరకు నామినేషన్ల స్వీకరణ జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొత్తం 69 మంది అభ్యర్థులు 117 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించగా, శుక్రవారం నామినేషన్ల పరిశీలనలో ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించామన్నారు. ఈ నెల 13 న 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, శని, ఆదివారాలు సెలవు దినాలై నందున నామినేషన్ల ఉపసంహరణ దరఖాస్తులు స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని తెలిపారు. వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం 12 జిల్లాలలో విస్తరించి ఉందని తెలిపారు.బ్యాలెట్ పేపర్ ద్వారా ఈ ఎన్నిక జరుగుతుందని, మొత్తం 4.63 లక్షల ఓటర్లు 605 పోలింగ్ స్టేషన్లలో తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని తెలిపారు. నల్గొండ శివారులోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న రాష్ట్ర గిడ్డంగుల శాఖ గోదాములో జూన్ 5న కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ములుగు రెవెన్యూ ఆదనపు కలెక్టర్, శాసన మండలి పట్టబద్రుల సహాయ రిటర్నింగ్ అధికారి సిహెచ్. మహేందర్ జి, ఏ ఆర్ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ ఆఫీసర్ స్పెషల్ కలెక్టర్ నటరాజ్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు.వెంకటేశ్వర్లు,మీడియా నోడల్ అధికారి ఇండస్ట్రీస్ జీఎం. కోటేశ్వర రావు పాల్గొన్నారు.

ప్రజల కోసం పోరాడే జహంగీర్ ను గెలిపించుకుందాం

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ-నాంపల్లి

ప్రజల కోసం పోరాడే వ్యక్తి భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపుదామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జహంగీర్ గెలుపుని కాంక్షిస్తూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం కష్టజీవులకు కార్మికుల కష్ట నష్టాల్లో పాలుపంచుకొని పోరాటాలు చేసే ఎర్రజెండా అభ్యర్థి జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే ప్రజల గొంతుకై ప్రజాసమస్యల్ని లేవనెత్తి పరిష్కారం కోసం పోరాడుతారని అన్నారు. కులం పేరుతో మతాల పేరుతో ప్రజల్ని చీల్చి రాజకీయాలు చేసే మతతత్వ బిజెపిని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, నాయకులు నాంపల్లి శంకర్, కర్నె వెంకన్న సైదులు, లింగస్వామి, కోటయ్య, పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-నకిరేకల్



లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే రానున్న ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, సయ్యద్ హాసమ్ కోరారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని మసీదు వద్ద ముస్లిం మైనార్టీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు. ఉన్న రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మతాన్ని రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారు ప్రజలు విచక్షణతో ఆలోచించి సిపిఎం పార్టీకి ఓటు వేయాలని కోరారు .ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు మర్రి వెంకటయ్య, సాకుట నరసింహ, ఒంటపాక కృష్ణ, కోడి గుంట్ల బుచ్చిరాములు ఒంటెపాక జమదగ్ని పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లాను ఫలితాల్లో అగ్రస్థానంలో నిలపాలి

- డీఈఓ అశోక్

నవతెలంగాణ-కోదాదరూరల్



పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ ఎస్ వెంకటరావు ప్రత్యేక కార్యచరణ రూపొందించి నవంబర్ మాసం నుండి ప్రత్యేక తరగతులు నిర్వహించడం మూలంగా పరీక్షాఫలితాల్లో జిల్లా, రాష్ట్రంలో మెరుగైన స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని కేటీఎస్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖపక్షాన కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి 10 జీపీఏ సాధించిన 161 మంది విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందజేసి మాట్లాడారు.ప్రత్యేక బృందాలు పర్యవేక్షణ చేయడంతో పాటు ఉపాధ్యాయులు సమిష్టికృషితో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు.ఉత్తమఫలితాలతో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అవుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో సూర్యాపేట జిల్లాలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలపాలని కోరారు.ప్రతిభాపురస్కారాలతో విద్యార్థుల్లో పోటీతత్వంతోపాటు మెరుగైనఫలితాలు సాధించాలని లక్ష్యం ఏర్పడుతుందన్నారు.అనంతరం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుండి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీఈ శ్రీనయ్య, సెక్టోరియల్ అధికారులు శ్రవణ్, జనార్ధన్, ప్రతాప్, మండలవిద్యాధికారి సలీంషరీఫ్, ఛత్రునాయక్, నిర్వాహకులు బాణాల కోటిరెడ్డి,పలు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-వేములపల్లి

ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని రావులపెంట, ఆమనగల్లు గ్రామాల్లో ఓటర్ల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లంపట్ల ప్రవీణ్ కుమార్, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి ,చింతకాయల వీరేందర్, కోల సైదులు, యశోద ,నగేష్, మారయ్య ,సైదులు, రమేష్ ,జానీ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు కేసీఆర్ పెద్దపీట

- బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బడుగు బలహీన వర్గాల అభ్యర్థులకు పెద్దపీట వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దని, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం రాత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత తో కలిసి మెల, తాళాలు, బోనాలు, డప్పు చప్పులతో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, టేస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త గుజ్జ యుగేందర్ రావు, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, ఆలేరు పట్టణ టిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మొగలగాని మల్లేషం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు బేతి రాములు , జూకంటి శ్రీకాంత్, రాయపురం నర్సింహ్ములు తదితరులు పాల్గొన్నారు.

'రఘువీర్ రెడ్డికే మాలలమద్దతు'

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికే మాలల మద్దతు ఇస్తున్నట్లు మాలమహానాడు జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి సప్పిడి సావిత్రితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, దళిత బహుజనులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోమహిళా నాయకురాలు రమణ, నల్గొండ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సప్పిడి కళ్యాణి, నాగార్జునసాగర్, నియోజకవర్గ అధ్యక్షురాలు ఎనమాల రాజేశ్వరి, దేవరకొండ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఎనిక శారద, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించండి

- కాంగ్రెస్ తోనే దేశ అభివద్ధి సాధ్యం
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

నవతెలంగాణ-నకిరేకల్



పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గద్దె దించితేనే దేశాభివద్ధి సాధ్యమవుతుందని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో నకిరేకల్ జన జాతర సభ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి ఓటు వేస్తే మన రాజ్యాంగం అభద్రతలో పడినట్లేనన్నారు. ప్రాథమిక హక్కులు హరించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియా కూటమి ప్రధాన లక్ష్యం పేదల సంక్షేమం, రాజ్యాంగాన్ని సంరక్షించడం అని పేర్కొన్నారు. మోడీ పదేళ్ల పాలనలో దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించాడన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా వారికి దారాదత్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రోలర్ బాండ్స్ ఇచ్చిన వారికే బీజేపీ కొమ్ము కాస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ఖాతాలను మొత్తం స్తంభింప చేసిందన్నారు. మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం, ఆకలి, పేదరికం, లైంగికదాడులు పెరిగిపోయాయన్నారు. ప్రజలను మోడీ రెచ్చగొట్టి ఎన్నికలలో లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణతో ప్రధాని మోడీకి వెన్నులో వణుకు పుట్టి కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. నాడు మోడీ ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు అయ్యాయో చెప్పాలన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడని, కనీస మద్దతు ధర అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. కుల గణన ,జనగణన చేస్తామన్నారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఏదో విధంగా లబ్ది పొందే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు చేసిందన్నారు. 30 లక్షల ఉద్యోగులను భర్తీ చేస్తామన్నారు. తెలంగాణలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలుచుకో లేదన్నారు. ఈ దెబ్బతో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయితదని జోస్యం చెప్పారు. రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పిన కూడా ఏనాడు కేసీఆర్ దా నిపై మాట్లా డలేదన్నారు. బీజేపీ, బీఆ ర్ఎస్ ఒకటేనన్నారు.

మందు పోసి జగదీష్ రెడ్డి మంత్రి అయ్యిండు: రాజగోపాల్ రెడ్డి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్ల గాను 11 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. అధికార దుర్వినియోగంతో సూర్యపేటలో జగదీశ్ రెడ్డి గెలిచిందన్నారు. కేసీఆర్ కు మందుపోసి జగదీష్ రెడ్డి మంత్రి అయ్యిండే తప్ప కష్టపడితే వచ్చింది కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కెసిఆర్ అహంకారంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రశ్నించే గొంతు లేకుండా చేశాడన్నారు. అభివద్ధి పేరుతో డబ్బుల కోసం చిరుమర్తి అమ్ముడుపోయిందని పేర్కొన్నారు.

అత్యధిక మెజార్టీ ఇస్తే 100 కోట్ల అభివద్ధి నిధులు: ఎమ్మెల్యే వీరేశం

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి నకిరేకల్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇస్తే 100 కోట్ల అభివద్ధి నిధులు నియోజకవర్గానికి వస్తాయని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సంఘటితంగా పనిచేసే నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీ తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టివిక్రమార్క ,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐసి సి కార్యదర్శి రోహిత్ చౌదరి, తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ ఎమ్మెల్యేలు మందుల సామేలు, కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులు పోలింగ్‌కు సిద్ధంగా ఉండాలి

- వేసవి దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేయాలి
- పోలింగ్ రోజు కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధింపు
- ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్/భువనగిరి

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్నందున జిల్లా ఎన్నికల అధికారులు పోలింగ్ కు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శుక్రవారం అయన హైదరాబాద్ నుండి పార్లమెంట్ ఎన్నికలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కు 78 గంటల ముందు,48 గంటల ముందు చేయవలసిన అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలపై దృష్టి సారించాలన్నారు. పార్లమెంటు ఎన్నికలలో స్ట్రాంగ్ రూమ్‌ల సీలింగ్, రిపోర్టులను సకాలంలో పంపించడం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. చివరి నిమిషంలో వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, ఎప్పటికప్పుడే వాటికి తీసుకున్న చర్యలపై సమాధానాలు పంపించాలని, అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే ఫిర్యాదులపై సైతం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, టాయిలెట్లు, సిబ్బందికి భోజనం సైతం ఏర్పాటు చేయాలన్నారు. చివరి సమయంలో పార్టీలు, అభ్యర్థులు మద్యం డబ్బు వంటివి పంపిణీ చేయకుండా వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు, పోలింగ్ రోజు కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధింపు, 48 గంటల ముందునుండి ఎలాంటి లౌడ్ స్పీకర్లకు అనుమతించవద్దని, ఎం సి ఎం సి ద్వారా మంజూరు చేసే రాజకీయ ప్రకటనల అనుమతులు తక్షణం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలు, వుమెన్ పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలకు సంబంధించిన ఫోటోలను శనివారం నాటికి పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ సీఈవోలు సర్ఫరాజ్ అహ్మద్,లోకేష్ కుమార్ లు పలు అంశాలపై సూచనలు ఇవ్వగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్, పార్లమెంట్ ఎన్నికల డిప్యూటీఆర్ఓ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఆర్డీవో రవికుమార్, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీదేవి, మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లానుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన ఐటీపాముల రవీంద్ర బీఆర్ఎస్ మండల కార్యదర్శి పదవిని వదిలి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని శుక్రవారం ఆ పార్టీలో చేరారు. రవీంద్ర వెంట 150 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరినట్టు తెలిపారు.

మునుగోడులో ఇచ్చే తీర్పు చారిత్రాత్మకంగా ఉండాలి

నవతెలంగాణ-మునుగోడు



ఈనెల 13న జరిగే ఎన్నికలలో మునుగోడు మండల ప్రజలు కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇచ్చే తీర్పు చరిత్ర ఆత్మకంగా ఉండాలని భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ , మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని కమ్మవారి గూడానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలు వచ్చారుగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నియంతృత పాలనతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మార్నేని భాస్కర్ , కోయ జ్వాకిన్, ఆర్ సుధాకర్, ఆర్ సాగర్,ఆర్ లూద్, రాజు, మారినేని కిరణ్ , వల్లపోతుల చిన్నయ్య , గోరంట్ల బాలశౌరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ మండల అధ్యక్షుడు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి ,మారినేని గ్రగోరి , కూరపాటి సాగర్, రామినేని శౌరి, మక్కెన సాగర్,ఇటుకులపాటి మధు , ఇటుకులపాటి బాలరాజు , కడగోట్టి మైకల్, రావెల ప్రదీప్ , గొల్లపూడి రాజారావు, వల్లంచెట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని హజ్ యాత్రికులకు శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని అరాఫత్ మస్జిద్ (చిన్న మస్జిద్)లో మిర్యాలగూడ హజ్ సొసైటీ డివిజన్ కార్యదర్శి అర్షద్ ఖాన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ముఫ్తీ ఇమ్రాన్, జానీ భాయ్, కమురుద్దీన్, షరీఫ్ బాయ్, ఏఎస్ఐ షరీఫ్, మొహమ్మద్ అఫ్సర్ పాషా, ఖాజా నజీముద్దీన్,ముఫ్తీ రియాజ్, ఎస్.కె ఖాసీం, మహమ్మద్ మజీద్ అలీ, ఎస్.కె నియమతుల్లా, ఎస్కే బషీర్, ఖాదర్ భాయ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హామీదుద్దీన్, హజ్ సొసైటీ సభ్యులు వాజిద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



నేడు క్యాండిల్ వాక్


నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా నైతిక ఓటు హక్కు పై నేడు రాత్రి 7 గంటల నుండి 8 గంటల మధ్యలో నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు క్యాండిల్ వాక్ ను నిర్వహిం చనున్నట్లు పార్లమెంటు ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశాల మేరకు క్యాండిల్ వాక్ ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు

- మౌలానా ఎహసానుద్దిన్ ఖాస్మి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి మద్దతు ప్రకటి స్తున్నట్లు జమైత్ ఏ ఉలేమా అధ్యక్షులు మౌలానా ఎహ సానుద్దిన్ ఖాస్మి ప్రకటించారు. గురువారం రాత్రి దారుల్ ఉలూమ్ నల్గొండలో జమైత్ ఉలేమాగువులు, ముస్లిం పెద్దలతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు సమావేశమయ్యారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు తీర్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు జమైత్ ఏఉలెమా అధ్యక్షుడు మౌలానా ఎహసానుద్దీన్ ఖాస్మి ప్రకటించారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు ముస్లిం మత పెద్దలకు, ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పిసిసి స్పోక్స్ పర్సన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముజ్జు, మత గురువులు మఫ్తి సిద్దిక్, అహ్మద్, మౌలానా అక్బర్ ఖాన్, మౌలానా యాసిర్, మౌలానా ఆబిద్ అంజుమషాది, మౌలానా జుబేర్, హఫీజ్ అతిక్, హఫీజ్ యూనిస్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | మే11. 2024 | www.navatelangana.com

బసవేశ్వరుని ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బసవేశ్వరుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బసవేశ్వరుని 890వ, జయంతి సందర్భంగా బీసీ, బలిజ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగ, బలిజ సంఘం జిల్లా నాయకులు పట్టూరి అంజయ్య, సురుగుల సురేష్, పట్టూరి శివ, గుండా శివ, పట్టూరి కోటి, భిక్షపతి, రవి పాల్గొన్నారు.


ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, ఎన్నికల నిబంధనలను అతిక్రమించకుండా, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించిన పోలీస్ అబ్జర్వర్ నవీన్ షైనీ నిఘా బృందాలను హెచ్చరించారు. శుక్రవారం ఆయన భువనగిరి, మునుగోడు, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి విస్తృత తనిఖీలు నిర్వహించారు. వాహనాలను పూర్తిగా చెక్ చేయాలని, నిబంధనల కన్నా ఎక్కువ ఉన్న నగదు జాగ్రత్తగా పరిశీలించి సీజ్ చేయాలని, డ్రగ్స్, గంజాయి రవాణను పకడ్బందీగా అరికట్టాలని, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని రకాలుగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట ఎసిపి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్‌సి కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, లైజనింగ్ అధికారి శ్యాంసుందర్, పోలీసు అధికారులు ఉన్నారు.

నేటితో ప్రచారానికి తెర

- పోలింగ్‌కు కౌంట్ డౌన్
- ఓటర్లలో కనిపించని ఉత్సాహం
- బూత్‌లవారీగా సమీక్షలు
- ఇక సోషల్ మీడియాలో ప్రచారహోరు
- అభ్యర్థులలో టెన్షన్



నవతెలంగాణ-సూర్యాపేట

లోక్‌సభ ఎన్నికల పర్వం కీలక దశకు చేరుకుంది. రెండు వారాలు జిల్లాలో హెూరాహెూరీగా సాగిన ప్రచారం పర్వం శనివారం సాయంత్రంతో తెరపడనుంది.ఉన్న కొద్దిపాటి సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అభ్యర్థులు వ్యూహ, ప్రతి వ్యూహాలను రచిస్తున్నారు. ఈ సమయంలో ప్రతి ఓటర్‌ను కలవడం సాధ్యం కానందున రోడ్ షోలకు అభ్యర్థులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రచారాన్ని సమీక్షించుకొని లోటుపాట్లపై సరిదిద్దుకోవడంపై దృష్టిసారిస్తున్నారు. ప్రధానంగా బూత్‌లవారీగా సమీక్షించుకొని దిద్దుబాటు చర్యలకు సిద్ధమవుతున్నారు.గడువు ముగిసిన అనంతరం సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని కొనసాగించడానికి ఆయా పార్టీలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి.మరోవైపు ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలుచేసేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ఇప్పటిదాకా ఇంటింటి ప్రచారం,సభలు,ర్యాలీలపై దృష్టి పెట్టిన అభ్యర్థులు ఉన్న ఒక్కరోజు సమయం వృథా అవుతుందని భావించి పట్టణ ,మండల కేంద్రాలలో భారీస్థాయిలో రోడ్‌షోలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని నల్గొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నుండి కృష్ణారెడ్డి, ఇక బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో గల అన్ని సెగ్మెంట్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డి, సీపీఐఎం అభ్యర్థి జహంగీర్,బీఆర్‌ఎస్ నుండి మల్లేష్, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ లు గ్రామాలలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. తమ ఎజెండా ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రజల వద్దకు వెళ్లారు. ఉన్న సమయాన్ని వినియోగించుకొని లోటుపాట్లను సరిదిద్దుకునే దిశగా అభ్యర్థులు ఆలోచన చేస్తున్నారు.పార్టీలో ఉన్న అసమ్మతివాదులు, అసంతృప్తులను అదుపులో పెడుతున్నారు. గ్రామాలలో ఉన్న వ్యతిరేక పవనాలపై దృష్టి పెడుతున్నారు.ప్రచారానికి వెళ్ళని గ్రామాలలో ముఖ్యమైన వ్యక్తులకు ఫోన్ల ద్వారా పలకరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల పోలింగ్‌కు ప్రధాన అంశమైన బూత్ కమిటీలు, పోలింగ్ ఏజెంట్లు తదితర వాటిపై సమాలోచనలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా నేడు మిగిలిన ఒక్కరోజు ప్రచారాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలనే దానిపై ఆయా పార్టీలు వ్యూహాత్మక రచన చేస్తున్నారు.ప్రచారానికి కొన్ని గంటలే మిగిలి ఉండడంతో అభ్యర్థులు సమయాన్ని వినియోగించుకోవడానికి మరింత వేగంగా ప్రజల్లోకి దూసుకెళ్లే ప్రయత్నాలను సిద్ధం చేసుకుంటున్నారు.తమకు దగ్గరగా ఉన్న వారితో గ్రామాలను విభజించి చర్చలు జరుపుతున్నారు. బూత్ లెవెల్ గా బాధ్యతలు అప్పచెప్పి తమకు అనుకూలంగా లేని ప్రాంతాలలో కొంత మంది అభ్యర్థులు డబ్బు ఖర్చు పెడుతున్నారు. నల్గొండ, భువనగిరి పార్లమెంట్ పరిధిలలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), బీజేపీల అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ జాతీయ ,రాష్ట్రస్థాయి నాయకులను స్టార్ క్యాంపెయినర్‌లను రంగంలోకి దింపి బహిరంగ సభలు, రోడ్‌షోలు ఇప్పటికే నిర్వహించిన విషయం విధితమే.ఇకపోతే పోలింగ్‌కు రెండు రోజులే కీలకం కానున్నందున ప్రచారం కంటే కూడా మంతనాలు, చర్చల పైన అభ్యర్థులు దృష్టి పెడుతున్నారు.ఈ క్రమంలో అభ్యర్థులు చివరి రెండు రోజులను వినియోగించుకునేందుకు కంటిపై కునుకు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారు. పొద్దంతా ప్రచారం చేస్తూనే రాత్రులు, అర్ధరాత్రులు రహస్య మంతనాలు జరుపుతున్నారు.అదేవిధంగా కుల సంఘాల వారితో కూడా చర్చిస్తున్నారు.. గెలుపు కోసం సర్వశక్తులను వడ్డుతున్నారు. ప్రధానంగా యువకులు, మహిళలు, ఉద్యోగస్తులు, పలు సంఘాల ఓట్లపై అభ్యర్థులు దృష్టి పెట్టారు.గెలిస్తే అన్ని విధాల సహకరిస్తామని అదేవిధంగా కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని తదితర హామీలను గుప్పిస్తున్నారు. నియోజకవర్గాలలో ఇన్ని రోజులు నిర్వహించిన ప్రచారం ఒక ఎత్తైతే చివరి రోజు నిర్వహించే అంతర్గత ప్రచారంపై అభ్యర్థులు ఫోకస్ పెట్టారు. పోలింగ్కు రెండు రోజుల గడువే ఉండటంతో అభ్యర్థులు సమీకరణలు ఎలా మారుతాయో అనే భయాందోళనలో ఉన్నారు. ఈ క్రమంలో చివరి రెండు రోజులు ఉమ్మడి జిల్లాలో కోట్లాది రూపాయలతో పాటు మద్యం ఏరులై పారే అవకాశం ఉంది. పూర్తి స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఓట్లు రాబట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రతి బూతులో కార్యకర్తలకు పోల్ మేనేజ్మెంట్ బాధ్యతలను అప్పగిస్తున్నారు.ఈ క్రమంలోనే మిగిలిన రెండు రోజుల తో పాటు మూడు రోజులలో ఎలాగైనా సరే ఓటర్లను కలవాలని కార్య చరణ తయారుచేసుకుని సుడిగాలి పర్యటన జరుపుతున్నారు.

ఓటర్లలో కనిపించని ఉత్సాహం

ఎండ తీవ్రతతో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఓటర్లలో పెద్దగా ఉత్సాహం కనిపించడం లేదు.ఇటీవల రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే.అప్పట్లో ప్రజలలో ఎన్నికలపై అమితమైన ఆసక్తి కనిపించింది.ఓటర్లు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. తాజాగా పార్లమెంటు ఎన్నికలలో ఓటర్లలో ఉత్సాహం కరువైంది.

మూడు రోజులే కీలకం

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు మరో మూడు రోజులే మాత్రమే ఉంది.13 వ తేదీ సమీపిస్తుండటంతో విజయమే లక్ష్యంగా అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఓటర్లను బుట్టలో వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.ఎన్ని రకాల ప్రచారాలు సాధించిన అంతిమంగా నోట్లు వెదజల్లి ఓట్లు కొనుగోలు చేయగలిగిన వాడిదే పైచేయిగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీలు ఈ అంశంపై సీరియస్‌గా దృష్టిసారించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ఓటర్ల జాబితాలను ప్రాతిపదికన చేసుకొని ఓటర్లను టార్గెట్ చేసేందుకు వ్యూహాలు రచించిన పనిలో అభ్యర్థులు, పార్టీలు బిజీగా ఉన్నాయి. కేవలం డబ్బే కాకుండా మందు, విందు లు కూడా పోలింగ్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉండడంతో ఇప్పటికే అభ్యర్థులు తమకు విశ్వాసపాత్రులుగా ఉండే నేతల ద్వారా గ్రామాలలో సిట్టింగ్‌లు ఏర్పాటు చేసి కులాలు, వర్గాల వారీగా నగదు, మద్యం పంపిణీ సిద్ధం చేస్తున్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ క్రమంలోనే మూడు నాలుగు రోజులుగా పోలీసు యంత్రాంగం జిల్లావ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు, దాడులు నిర్వహిస్తుంది. పోలింగ్కు ముందు మిగిలి ఉన్న ఈ మూడు రోజులే గెలుపోటములను శాసించే అవకాశం ఉండడంతో అభ్యర్థులు దీనిపై దృష్టి సారించారని పరిశీలకులు చెబుతున్నారు.ఈసారి అభ్యర్థుల మధ్య నడుస్తున్న హోరాహోరీ పోరుతో గెలుపెవరిదనేది సస్పెన్స్‌గా నెలకొంది.

గెలిపిస్తే గోదావరి జలాలను సాధిస్తా

- భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

తనకు ఓట్లు వేసి గెలిపిస్తే గోదావరి జలాలను సాధించి తాగు, తాగునీరు అందిస్తానని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ అన్నారు. మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, కూరెళ్ళ, రాఘవాపురం గ్రామాలలో శుక్రవారంరోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని, భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజా సమస్యలను తెలిసిన వ్యక్తిని, తాను ఎన్నికలలో గెలిచినా ఓడిన నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తానని ఆయన అన్నారు. పోటీ చేస్తున్న బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పార్లమెంట్ పరిధిలోని ప్రజల సమస్యలు గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఎ ఒక్క రోజు అయినా గ్రామాల్లోకి వెళ్లి ప్రజల పక్షాన పోరాడిన చరిత్ర అభ్యర్థులకు లేదని, ప్రజలకు ధనం, మద్యం ఎర చపి ఓట్లను దండుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి ప్రజల పక్షాన నిలిచి నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి



- చేనేత కార్మికసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గోశిక స్వామి

నవతెలంగాణ-చౌటుప్పల్

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని చేనేత కార్మికసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గోశిక స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 9,10 వార్డుల్లో భువన గిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్.డి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ చేనేత కార్మికసంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా జహంగీర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లావ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. డబ్బు సంపాదన, పదవుల కోసం పార్టీలు మార్చే అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్, నాయకులు గోశిక కరుణాకర్, గుర్రం నర్సింహ, గంజి రామచంద్రం, బత్తుల లక్ష్మయ్య, కందగట్ల ఆనంద్, జిల్లా శ్రీనివాస్, రుద్ర యాదగిరి, దేప అలివేలు పాల్గొన్నారు.

జహంగీర్ గెలుపుతోనే పేదలకు మేలు

నవతెలంగాణ-చౌటుప్పల్



భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలుపుతోనే పేదలకు మేలు జరుగుతుందని సీపీఐ(ఎం) మున్సిపల్ నాయకులు ఉష్కాగుల శ్రీనివాస్, రమేశ్ తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో జహంగీర్‌ను గెలిపించాలని ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందని విమర్శించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పిడి పాండు, కుమార్, ఊదరి నర్సింహ, తొర్పునూరి శ్రీకాంత్, ముప్పిడి కిష్టయ్య, తొర్పునూరి సైదులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బాధ్యత మాదే



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి మెజార్టీ వచ్చిన గ్రామాలలో అభివృద్ధి బాధ్యత మాదేనని కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య అన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్గొండ మండలం కంచనపల్లి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తీసుకొచ్చి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గౌరవాన్ని మరింత పెంచాలన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పు నవీన్ గౌడ్, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు దండు ఎల్లయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా జీకేఅన్నారం, దీపకుంట్ల గ్రామాల్లో పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మర్రి మల్లయ్య, మాజీ వార్డ్ సభ్యులు మర్రి సోములు,మర్రి యాదయ్య,కొప్పోలు నరసింహ,కొప్పోలు అశ్విని, మాజీ సర్పంచ్ ఈశ్వర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో సీపీఐ(ఎం) గెలుపు పేద ప్రజల బతుకుల్లో వెలుగు

- పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-మర్రిగూడ

13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ గెలుపు అణగారిన పేద ప్రజల బతుకులు వెలుగు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు.శుక్రవారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజల పైన పెను భారాలు మోపుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే పార్టీలను ఓడించాలన్నారు.30 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ ప్రజల కోసం శ్రమిస్తున్న మహమ్మద్ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గిరి వెంకటయ్య,ఏర్పుల దుర్గమ్మ,దొడ్డి అనిత,సేపూరి మమత సైదమ్మ,రాధిక,గుల్లి సుగుణమ్మ,గుయ్యని రాధిక తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ -మునుగోడు

ఈనెల 13న తెలంగాణ వ్యాపితంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడు ఆ పార్టీకార్యాలయంలో జరిగిన మునుగోడు నియోజకవర్గ సమావేశం లో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి నిరుద్యోగం అవినీతి పరిష్కరించకుండా దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటీకరణ చేస్తూ రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి ఈ దేశాన్ని ఆదానీ అంబానీలకు దేశ సంపదను దోచుపెడుతున్న కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు అంజచారి ,గురిజే రామచంద్రం ,గాలయ్య, రామలింగం,నరసింహ, వెంకటేశ్వర్లు ,మండల కార్యదర్శులు చాపల శీను ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి మల్లేష్‌ను గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-మోత్కూర్



భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, బూడిద బిక్షమయ్య గౌడ్, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని అనంతరం బైక్ ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకోబ్ రెడ్డి, కంచర్ల అశోక్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తీపి రెడ్డి మేఘ రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు పట్టణంలో బుధవారం కొలనుపాక రోడ్డు, సంతోష్ నగర్ కాలనీ 1వ వార్డులో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ వార్డు అధ్యక్షులు కటకం మల్లేష్ ఆధ్వర్యంలోఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నీలపల్లి కవిత, కటకం మల్లమ్మ, మహమూద్, శ్రీధర్, వీరు వంటి గోపాలకృష్ణ, సరోజన, సన్నీ లక్ష్మీ, స్వర్ణలత, అజమ్మ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో మండలంలోని చందుపట్ల బండసోమారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చందుపట్ల బ్యాంక్ చైర్మన్ బాల్గురి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నంపాడు, కొండల్ రెడ్డి, కంకల కిష్టయ్య, కటిక జంగయ్య, సిలివేరు మధు, జమ్ముల రమేష్, సుబ్బురు బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు, సత్యనారాయణ గౌడ్, నల్లమాస అశోక్, గ్రామ పెద్దలు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



గిరిజన ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డినాయక్ తండా, మీటితండా, పచ్చర్లబోడు తండా గ్రామాల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాటాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి మోహన్ రెడ్డి, నాయకులు లచ్చి రామ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బానోతు నరసింహ నాయక్, మండల కార్యదర్శి ధరావత్ పాండు నాయక్,రెడ్డినాయక్ తండా గ్రామశాఖ అధ్యక్షులు రాఘు నాయక్, హత్య నాయక్, దేవసోతు నరేష్, కూనుసోతు కృష్ణ నాయక్, బానోతు శంకర్ నాయక్, గుగులోతు పత్య నాయక్, నరసింహ నాయక్, జై హిందు నాయక్, అంజి నాయక్, పండు నాయక్, సక్రు నాయక్, దేవి సింగ్ నాయక్, శ్రీను నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్: పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు, సేవాదళ్ మహిళా నాయకురాలు ప్రచారం నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ పడిగెల ప్రదీప్ రేణుక, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కుక్కదువు సోమయ్య, సామల రవీందర్, హిరేకర్ శ్రీను, ముల్తానిషా, డాకూరి ప్రకాష్ దేవరకొండ నరసింహ చారి, బండారు రవి వర్ధన్, కాల్య స్వాతి, భరత్ గౌడ్ ఎండి ఇఫ్తార్, ఉడుత రమేష్, కూర శివ, శివ ,సిరిపంగ నాగరాజు, సేవాదళ్ జిల్లా కార్యదర్శి ఉప్పలపల్లి ప్రమీల, రేణుక, సుజాత, లక్ష్మీ, భద్రమ్మ, పాల్గొన్నారు.

వాత్సల్య ఫార్మసీ కళాశాలలో వార్షికోత్సవం

నవతెలంగాణ -భువనగిరి

స్థానిక భువనగిరి శివారులో గల అనంతారంలో వాత్సల్య ఫార్మసీ కళాశాలలో వార్షికోత్సవ, స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎంపల్ల పాపారావు, విశిష్ట అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్ ఇనిస్పెక్టర్ జె. అశ్విన్ కుమార్ మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా డిప్యూటీ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శిల్పిని, కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ జిలకర వెంకట సురేష్, ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వై పాపారావు సభను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం డ్రగ్ ఇనిస్పెక్టర్ జె. అశ్విన్ కుమార్, జిల్లా డిప్యూటీ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శిల్పిని మాట్లాడారు. కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు చదువుతోపాటు పరిశ్రమలకు కావలసిన అన్ని రకముల నైపుణ్యతలను నేర్పిస్తూ వారిని నిష్ణాతులను చేయడమే వాత్సల్య కళాశాల ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. విద్యార్థుల ఆటపాటలతో వాత్సల్య కళాశాల ప్రాంగణం పండగ వాతావరణంలా మారిపోయింది.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

దేశ సమైక్యత,సమగ్రత కోసం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు కులాలు, మతాల పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ,వారి మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న ఆర్ఎస్ఎస్,బీజేపీని ఓడించాలని కోరారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించిందని,కార్మిక హక్కులను కాలరాసిందని విమర్శించారు.బీజేపీ అనుసరించిన విధానాల వల్ల ఆర్థిక అసమానతలు పెరిగాయని,అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతన హక్కులు అమలుకు నోచుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మానాయక్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ మోసాలపై పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-చింతపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసాలపై పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలతో సమావేశమై వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టి నిరుపేద ప్రజలకు అండదండగా ఉన్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినఅనంతరం వారు చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్క నిరుపేద గుండెల్లో నిలిచాయన్నారు. నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని వారు పేర్కొన్నారు.గొల్లపల్లి,విరాట్నగర్,సమైక్య కాలనీ, ప్రశాంతి పురి కుర్మేడు, తదితర గ్రామాలలో ముమ్మర ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని తీదేడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనంతుల నరసింహ గౌడ్, ఆలంపల్లి వెంకటయ్య, అలవాల కాటం, శ్రీకాంత్, శివ, మల్లేష్, యాదయ్య, జంగయ్య,, శ్రీను, సాయి, తీదేడు గ్రామంలో ఆ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధన చారి,పార్టీ ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి, తిరుమణి పాపయ్య,సిమర్ల శ్రీను యాదవ్,వీరమల్ల వెంకటయ్య,గంటెల ఆంజనేయులు,శివర్ల పర్వతాలు,దాసరి ముత్తయ్యమర్రు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



మంచినీటి సమస్య పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం నియోజక వర్గంలోని పలు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వచ్చి ఎమ్మెల్యే సమక్షంల కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో గల్లికి గల్లికి సీసీ రోడ్డు వేయిస్తానన్నారు.దేవరకొండ అభివృద్ధి చెందాలంటే రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాల అన్నారు.లావుని పట్టాలు, ఫారెస్ట్ భూమి పట్టాల గురించి అసెంబ్లీ లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.ఈ కార్యక్రమంలో సిరాజ్ ఖాన్, హనుమంతు వెంకటేష్ గౌడ్ , జంగి రెడ్డి ,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని దేవరోని తండాకు చెందిన మాజీ వార్డుసభ్యుడు ఇస్లావత్ శ్రీను నాయక్, మరి కొంతమంది యువకులు బీఆర్ఎస్‌ను వీడి శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ చైర్మన్ వడ్తే దేవేందర్ నాయక్, నల్లగాస్ జానీ యాదవ్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, గుమ్మడవెల్లి మాజీ ఎంపీటీసీలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ , తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -పెదవూర

మండల కేంద్రంలోని రంగప్ప కాలనీకి చెందిన ఆవుల చెన్నకేశవులుకు కొద్ది రోజులక్రితం బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. శుక్రవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి ఆయనున్న పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌షోలు, కార్నర్ మీటింగులతో జోరుగా ప్రచారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎన్నికలు సమీపిస్తున్నవేళ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న రాజకీయ పార్టీల ముఖ్య నాయకులుఅభ్యర్థులతో పాటు ఇన్‌చార్జీలు తన పార్టీ అభ్యర్థికి పడే ఓట్ల బలాబలాలను లెక్కించుకుంటూ పల్లెల్లో పట్టణాలు ప్రచారం నిర్వహించుకుంటూ ప్రచారరథాలను తిప్పుతున్నారు.రోడ్‌షోలు కార్నర్ మీటింగ్‌లతో పచారాన్ని వేగవంతం చేస్తున్నారు.రాజకీయ పక్షాలు అభ్యర్థుల గెలుపు భారం బాధ్యతను భుజాన వేసుకున్న పార్లమెంట్ ఇన్‌చార్జిలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు తమ తమ రాజకీయ ఎత్తుగడలకు పదునుపెడుతున్నారు.కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి ఇచ్చిన ఆరు గ్యారెంటీల ఆమాలు గురించి పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ పరిపాలనలో జరిగిన అవినీతి అక్రమాలు వివరించుకుంటూ ప్రచారం నిర్వహిస్తుండగా బీఆర్ఎస్ పార్టీ మాత్రం తాము అధికారంలో ఉన్నప్పుడు చేసిన సంక్షేమపథకాలు, రైతుబంధు, ఉచిత నిరంతర విద్యుత్, పెన్షన్లు, సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఎత్తుగడలతో బీఆర్ఎస్ నాయకులు పని చేస్తున్నారు. మరోవైపు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి నల్లగొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి గెలుపు కోసం ఇప్పటికే రెండుసార్లు ముఖ్య కార్యకర్తలతో సమావేశం హుజూర్‌నగర్‌ల, కోదాడలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో, జిల్లా అంతా జరిగిన ప్రచారంలో పాల్గొని జయవీర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నాడు.నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని ఐదు శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు అధికారంలో ఉండడం కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గం మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ఆయన సతీమణి పద్మావతిరెడ్డి ఎమ్మెల్యేలుగా ఉండడం వలన కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ వస్తుందని గంటాపదంగా చెప్తున్నారు.అదేవిధంగా మరోవైపు సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ జగదీశ్‌రెడ్డి,బీఆర్ఎస్ ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తదుపరి ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ హామీలకే పరిమితమవుతుంది గానీ ఆచరణలో మాత్రం హామీలు అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా ఒకవైపు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం ఎత్తుకుపైఎత్తులు వేసుకుంటూ ముందుకుపోతున్నారు అభివృద్ధిపై చర్చలకు సిద్ధమని కాంగ్రెస్‌కు సవాళ్లు విసురుతున్నారు నాయకులు అంతా పట్టణాల్లోనూ మండల కేంద్రాల్లోనూ కార్నర్ మీటింగులు పెడుతుండగా పల్లెల్లో మాత్రం ఆయా పార్టీల కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తమ పార్టీకి అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రతిరోజు ఒక్కో మండల కేంద్రంలో నేతలు ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు మాత్రం ఎన్నికలజోష్ తగినట్లుగా కనిపిస్తుంది.ఎండలు తీవ్రత ఉండడం, ఆశించినస్థాయిలో కార్యకర్తలకు ఆర్థికసాయం అందకపోవడం వలన కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలలో పాల్గొనడం లేదు నామమాత్రంగానే ప్రచారాలు జరుగుతున్నాయి. పార్లమెంట్ నియోజకవర్గం స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థి ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ఖర్చు కొంత భరిస్తున్నప్పటికీ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేయడంలో వెనుకంజలో ఉన్నారు.అదేవిధంగా ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు కూడా ఆర్థికంగా తోడ్పాటు అందించకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరాశలో ఉన్నారు.ఇక బీజేపీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గతంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా పనిచేయడం వల్ల నియోజకవర్గంలో పర్యటిస్తూ కార్నర్ మీటింగులు పెడుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.గతంలో సన్నిహితంగా ఉన్న కుటుంబాలను, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,జెడ్పీటీసీలతో తనకున్న సంబంధాలతో సంబంధాలతో చర్చించుకుంటూ ఈసారి తమ విజయానికి కృషి చేయాలని అభ్యర్థిస్తున్నారు. పార్లమెంట్ స్థాయిలో పార్టీ బలంగా లేకపోవడం వల్ల గెలుపనేది సందేహంగానే మిగిలింది.కేవలం నరేంద్రమోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా తీసుకొని ఆయన ప్రచారం చేసుకుంటూ ముందుకెళ్తున్నారు.కాంగ్రెస్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తూ ఉభయ కమ్యూనిస్టులు కూడా సహకరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.దీంతో కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు ఆయన గెలుపు సునాయాసంగా మారింది. కేవలం లాంచనప్రాయం గానే ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



ఇంటింటి ప్రచారంలో.. మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేల్ ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు తిరుమలగిరి మున్సిపాలిటీ 8వ వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెరిపోతుల బాబు గౌడ్, మాధ నాగేష్ గోలుసుల కొమురయ్య మేరుగు కుమార్, గణేష్,రఘు వజ్జ వెంకటేష్ మోలుగురి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

57 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్లగొండ వైపు నుండి చిట్యాల వైపునకు. 57 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను. టీ జి 05టీ 0324 నెంబర్ గల ఐచర్ వాహనంలో అక్రమ రవాణా చేస్తుండగా శుక్రవారం జాతీయ రహదారిపై స్థానిక పోలీసులు తనిఖీ లో పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై అంతి రెడ్డి తెలిపారు.అందాజా 57 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ నల్లగొండ వైపు నుండి చిట్యాల వైపునకు అక్రమ రవాణా చేస్తుండగా గోపాలయపల్లి ఆర్చ్ సమీపములో గల పంజాబీ దాబా వద్ద అట్టి వాహనమును పట్టుబడి చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దానిలో భాగంగా శుక్రవారం ఎలక్షన్ అబ్జర్వర్ ఐపీఎస్ నవీన్ షైనీ నార్కట్‌పల్లి మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక

-ఎంఎల్ఏ సామెల్

-కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శాసనసభ సభ్యుల సమక్షంలో పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడి స్వేచ్ఛాయుతమైన ఇందిరమ్మ రాజ్యం కోసం గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్టే ఈ పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాత బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి మల్లారెడ్డి పగ్గిల్ల అశోక్ రెడ్డి, చురకంటి చంద్రారెడ్డి సాబడి వాసు పాల్వాయి నాగరాజు బండారు లింగారెడ్డి ఇమ్మారెడ్డి దామోదర్ రెడ్డి ఇరుగు మధు నకరికంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పివిరావు జయంతి వేడుకలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు 73 వ జయంతి వేడుకలను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పివి రావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నల్గొండ నియోజకవర్గ అధ్యక్షులు రొయ్య కిరణ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు లకుమాల లింగయ్య, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు చింతమల్ల పాండురంగయ్య, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు పెంటమల్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.